మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## కోడిగుడ్డుపై సుభాష్‌చంద్రబోస్ చిత్రాన్ని చిత్రించిన రామరాజు



**గజ్వేల్, జనవరి 23 (ప్రభాతవార్త):** సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణానికి చెందిన కళారత్న రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సోమవారం వినూత్నంగా కోడిగుడ్డుపై సుభాష్‌చంద్రబోస్ చిత్రా న్ని అద్భుతంగా చిత్రించి తన దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం 23 వేల నాణాలతో 11 అడుగుల సుభాష్‌చంద్రబోస్ చిత్రాన్ని చిత్రించానని, గత సంవత్సరం సబ్బుబిల్లపై, ఈ సంవత్సరం చిన్న సైజులో ఉన్న కోడిగుడ్డుపై చిత్రించానన్నారు. చీకటి వెనుక వచ్చే ఉదయం కోసం వేచి చూడమన్న మహనీయుని జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**కొల్చారం, జనవరి23 ప్రభాతవార్త:** వచ్చే నెల 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఏడుపాయల మహా శివరాత్రి జాతర ఏర్పాట్లలో భాగంగా సోమవారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోని టేకులగడ్డ వద్ద తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటుకు మెదక్ రీజియన్ రీజనల్ మేనేజర్ సుదర్శన్, మెదక్ డీఎం రవిచందర్‌లు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వనదుర్గా భవాని మాతను దర్శిం చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న రీజనల్ మేనేజర్ సుదర్శన్, డీఎం రవించదర్



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి రూపాల

## రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 23, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామంలో వెలసి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాఘమావాస్య సందర్భంగా కేంద్ర మంత్రిపురుషోత్తం రుపాల, దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావులకు ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయంలోకి ఘన స్వాగతం పలికారు. అలాగే శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో ఆలయాలకు మహర్ధశ వచ్చిందన్నారు. ఆలయాలాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హిందు సాంప్రదాయాలకు, సంస్కృతికి అందం పట్టినట్లు తెలంగాణలో దేవాలయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పూజరి చంద్రం, ఆలయ అధికారి విశ్వనాథ శర్మ, ఆలయం అర్చకులు శ్రీనివాస్, సాంకేత్ శర్మ, జంగం రాజు, కమిటీ సభ్యులు, ఆగ్రహారం సర్పంచ్ కొండ్ర సుగుణ, బిజెపి పార్లమెంట్ కో కన్వినర్ చింత సంతోష్ గుప్త, నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, జలేందర్ రెడ్డి, దూలం వెంకట్ గౌడ్, పూజరి నవీణ్, శ్రీనివాస్ రెడ్డి, భిక్షపతి గౌడ్, మంగలి సాయిలు, మంద అనిల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**



కంటి వెలుగు కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**దుబ్బాక, జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం దుబ్బాక పట్టణంలో 16వ వార్డులో అలాగే అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిన్ననిజాంపేట గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథంతో కలసి తనిఖీ చేశారు. కంటి పరీక్షలు ఎలా జరుగుతున్నాయని అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అవ్వ అద్దాలు ఇచ్చారా నీకు కళ్ళు సరిగా కనిపిస్తున్నాయా, పెన్షన్ సరిగా వస్తుందా అని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఛైర్పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్ దేవుని లలిత, డాక్టర్ భార్గవి, వైద్య సిబ్బంది, చిన్ననిజాంపేట గ్రామ సర్పంచ్ శేర్ల రచణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, కంటి వెలుగు అధికారి డాక్టర్ సాయిరాం, తహశీల్ధార్ విరేశం, ఎంపిడిఓ భాస్కర శర్మ, ఏఎన్ఎంలు ప్రమీల, శశికళ, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**మిరుదొడ్డి, జనవరి 23, ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ హెచ్చరించారు. సోమవారం మిరుదొడ్డి గ్రామ పంచాయతీ అవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అయన పరిశీలించారు. వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన వారితో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రోజుకు 150 మంది వైద్య శిబిరానికి వచ్చేలా అంగన్‌వాడీలు, అశ కార్యకర్తలు అధికారులు కృషి చేయాలన్నారు. శిబిరానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

**కలెక్టర్ ఆగ్రహం**

గ్రామ పంచాయతీ అవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం పట్ల కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఇరుకు గదులలో సరిగా వెలుతురు లేని చిమ్మనిచీకటి ఉన్న గదిలో శిబిరాలు ఏర్పాటు చేయడం పట్ల కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిపి గజ్జల సాయిలు, సర్పంచ్ రంగనమైన రాములు, అత్మక మిటీ ఛైర్మన్ భాస్కరాచారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కాశీనాథ్, ఎంపిడిఓ రాజిరె డ్డి, వైద్యాధికారి షమీన, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, ఎపీఎం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 23, ప్రభాతవార్త:**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, అదనపు అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లా అధికారులు తమ శాఖకు వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఆర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ పరిధిలో పరిష్కరించ గలిగినదైతే పరిష్కరించాలని లేనట్లయితే, వారికి పరిష్కారం కాకపోవడానికి గల కారణాన్ని వివరించాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం (55) దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి (30), ఇతర శాఖలకు చెందినవి (25) దరఖాస్తులు వచ్చాయి. భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు తదితర సమస్యలపై ఆర్జీలు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్లు అధికారులకు సూచన



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రమేష్

**మెదక్, జనవరి23 ప్రభాతవార్త:**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ రమేష్ సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 49 వినతులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి డీఎస్‌వో శ్రీనివాస్‌తో కలిసి వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలకు సంబంధించి 39 వినతులు రాగా, డబుల్ బెడ్‌రూం ఇండ్లు కావాలని 4 వినతులతో పాటు ఆసరా పింఛన్లు, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సహాయం, ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం కావాలని మరో 6 వినతులు అందాయి. అట్టి విజ్ఞప్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ సత్వర పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ, మహిళా శిశు సంక్షేమాధికారి జెంలా నాయక్, బ్రహ్మాజీ, పశు సంవర్ధక అధికారి విజయశేఖర్‌రెడ్డి, నీటి పారుదల ఈఈ శ్రీనివాస్‌రావు, కలెక్టరేట్ ఏవో యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

**డబుల్‌బెడ్‌రూమ్ కేటాయించి ఆదుకోండి**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 23, ప్రభాతవార్త:** తమకు సోంత ఇల్లులేదని, 40సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటున్నామని, డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించాలని సంగారెడ్డి పట్టణంలోని సోమేశ్వరవాడకు చెందిన షాహిన బేగం సోమవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రంను అందజేసింది. తన కూతురుకు మానసిక స్థితి సరగాలేదని, తమదిపేద కుటుంబమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులలో తమ కుటుంబం అద్దెకూడ చెలించలేని స్థితిలో ఉందని, తమను ఆదుకోని డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని ఆమె వినతి పత్రంలో కోరింది.



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మహిళ





అగ్నిగుండాలలో పాల్గొన్న భక్తులు, అగ్నిగుండాలు దాటుతున్న భక్తులు

## ప్రశాంతంగా ముగిసిన చిన్నపట్నం అగ్నిగుండాలు

### పెద్దఎత్తున్న తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, జనవరి 23, ప్రభాతవార్త :**
కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో హైదారాబాద్ యాదవ సంఘం అధ్వర్యంలో కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి అలయవర్గాల సహకారంతో సోమవారం, పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమం అంగరంగవైభవంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అగ్నిగుండాల ప్రవేశ కార్యక్రమం అధ్యంతం ఉత్కంఠభరితంగా కొనసాగగా, పెద్దపట్న చూసిన భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. ముందుగా పంచవర్ణాలతో పెద్దపట్నం తయారు చేసి అనంతరం పంచ పల్లవాలు (ఐదు రకాల మామిడి, జువ్వి, రాగి, మేడి, మర్రి)ల కట్టెలను వరుసుగా పేర్చి అగ్నిగుండంగా మార్చారు. అలయ అర్చకులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అలయం నుంచి పెద్దప్నటం, అగ్నిగుండం వరకు తీసుకవచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపట్నం, అగ్నిగుండాలను అలయ అర్చకులు దాటిన వెంటనే భక్తులు పట్నం, అగ్నిగుండాలను దాటారు. అనంతరం భక్తులు స్వామి వారి అలయంలోకి ప్రవేశించి మల్లికార్జున స్వామి, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలను దర్శించుకున్నారు. అలయ సంప్రదాయ మేరకు శివసత్తులకు, ఘనాచార్యులకు అలయ చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీ కమిటీ సభ్యులు కండువా,జాకెట్ ముక్కలతో పాటు స్వామి వారి బండారిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, అలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు. కాగా పెద్దపట్నం, అగ్నిగుండాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా డీసీపీ అడ్మిన్ మహేందర్ అధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించిన భక్తులకు, బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులను అయన అభినందించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీబీ సతీష్, ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్, పోలీసు అధికారులు రవీందర్‌రాజు, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్, కిరణ్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**మంత్రి హరీష్‌రావుకు మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్ వినతి**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 23, ప్రభాతవార్త ః**
నూతనంగా మున్సిపాలిటీగి ఏర్పడిని రామాయంపేట పట్టణ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ వినతిపత్రాన్ని సమర్పించారు. సోమవారం నాడు రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకోసం మంత్రిని కలిసేందుకు వెళ్లిన సందర్భంలో రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి పనులకు రూ. 50 కోట్లు నిధులు మంజూరి చేయాలని మంత్రికి వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయుట, అభివృద్ధి పనులకు రూ.50 కోట్ల నిధుల మంజూరి చేయుట, పాత జాతీయ రహదారి మరియు మెదక్ రోడ్డు నందు బటర్‌ఫ్లై లైట్లు ఏర్పాటు చేయుటకు విన్నవించారు. పట్టణంలో ఉన్న రోడ్లు మరియు మురికి కాలువలు పూర్తిగా పాడయిపోయినందున వాటి స్థానములో నూతనంగా సీసీ రోడ్లు ఏర్పాటు చేయుటకు మరియు మురికి కాలువలు నిర్మాణము చేయుటకు నిధులు మంజూ రి చేయాలని కోరారు. అంతే కాకుండా పట్టణంలో వెటర్నరీ హాస్పిటల్ ప్రస్తుత ము చిన్నదిగా శిథిలావస్థలో ఉన్నందున ఇట్టి దానిని వేరొక స్థలములో పక్కా భవనము ఏర్పాటు చేయుటకు తగినన్ని నిధులు మంజూరీ చేయాలన్నారు. పట్టణంలో ఆయుర్వేద హాస్పిటల్ ప్రస్థుతము శిథిలావస్థలో ఉండి డాక్టర్లు కూడా ఎవరు లేరని, ఇట్టి దానిని వేరొక స్థలములో పక్కా భవనము ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో డాక్టర్‌లు ఉండునట్లు చేయగలరని ఆయన కోరారు. ముఖ్యంగా రామాయంపేట పట్టణంలో చిన్నపాటి వర్షముగాని, గాలి దుమారం గాని వచ్చినప్పుడు తీవ్ర విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయని, పట్టణంలోని కం డక్టర్ వైర్, స్థంబాలు గత 60 సంవత్సముల క్రితం వేసినవే ఉండడం వలన కరెంటు సమస్యలు ఏర్పడుచున్నవన్నారు. దీనికి సంబంధించి స్థానిక విద్యుత్తు ఇంజనీరు ఇచ్చిన సమస్యల పట్టికను జతచేస్తూ, విద్యుత్తు సమస్యలు రాకుండా తగినన్ని నిధులు మంజూరీ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే పట్టణంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు గావింపబడినదని, పట్టణం జాతీయ రహదారిపైన ఉండి పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి అత్యవసర కేసులు వస్తాయని, కాని ఆసుపత్రిలో డాక్టర్లు మరి యు సరిపడా సిబ్బంది లేక క్షతగాత్రులు, రోగులు తీవ్ర ఇబ్బంది పడి హైదరా బాద్ వెళ్లవలసి వస్తుందన్నారు. కావున ఆసుపత్రిలో సర్జన్, మరియు గర్భిణీల ను చూసుటకు, డెలివరీలు చేయుటకు డి.జి.ఓ అండ్ అనాస్థీషియాతో పాటు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండునట్లు సిబ్బందిని నియమించాలని మున్సిపల్ చైర్మెన్ మంత్రి హరీష్‌రావుకు విన్నవించారు.



మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : అడిషనల్ కలెక్టర్



వృద్ధులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్

**జగదేవ్‌పూర్, జనవరి 23 (ప్రభాతవార్త):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. మండల పరిధిలోని అంతాయగూడ గ్రామంలో సోమవారం కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకంలో 18 సంవత్సరాలు పైబడిన వారందరూ పరీక్షలు నిర్వహించుకొని ఉచితంగా అందించే అద్దాలను, ఆపరేషన్లను వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు తగిన సౌకర్యాలు కల్పించాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు కంటి వెలుగు పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తీగుళ్ళ సత్యం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు, కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు హేమ సురేష్, ప్రధాన కార్యదర్శులు బాలకిషన్, చెక్కల పరమేశ్వర్, స్థానిక ఉపసర్పంచ్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు గణేష్, మామిండ్ల శ్రీను, పంచాయతీ కార్యదర్శి చిలుముల రవి, ఆశ వర్కర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న అఖిలపక్షం నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి23 ప్రభాతవార్త:**
అనాధల హక్కుల సాధన కోసం మెదక్‌లో అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా జరిగింది. సోమవారం మెదక్ ఐబీలో అనాధల హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, తెలంగాణ స్వారాజ్యం పార్టీ వ్యవస్థాపకులు చంద్రశేఖర్, మాదిగ మహిళా సమాఖ్య నాయకురాలు ప్రేమిల మాదిగ, బీజేపీ నాయకులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రంలో అనాధలకు అమ్మ, నాన్న పూర్తిగా ప్రభుత్వమేనని చెప్పి ఇప్పటికీ 7 సంవత్సరాల 7 నెలలు గడిచినా, ఇప్పటి వరకు అనాధలకు హక్కులను, సంరక్షణ బాధ్యతను విస్మరించిందన్నారు. సామాజిక ఉద్యమాల నేత మందకృష్ణ మాదిగ చేసే ప్రతి ఉద్యమం అట్టడుగు వర్గాల, పేదలకు సంపూర్ణ న్యాయం చేసేవిధంగా ఉంటున్నాయన్నారు. ఈ అనాధల హక్కుల సాధన ఉద్యమం సమాజంలోని అన్ని పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో ఉధృతం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమించి అనాధలకు న్యాయం చేసేందుకు ప్రతి ఒక్కరం ముందుంటామన్నారు. ప్రభుత్వం తక్షణమే అనాధలకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు, సభ అధ్యక్షులు అస్త్రగళ్ల బాలరాజు మాదిగ, కొమ్ము శేఖులు మాదిగ, మద్దూరి కృష్ణ మాదిగ, చెట్లపల్లి ప్రభాకర్ మాదిగ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు



సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్న మహిళలు

**పెద్దశంకరంపేట, జనవరి23 ప్రభాతవార్త:**
వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్య వైశ్య సంఘం భవనంలో మండల ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట కుంకుమార్చనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్‌గుప్త మాట్లాడుతూ అహింసా మార్గమే మానవాళికి శ్రేయస్కరమని, ప్రాణం కన్నా మానమే మిన్న అని ఆత్మార్పణ చేసి చరిత్రలో తొలి త్యాగశీలిగా ఆర్య వైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకాపరమేశ్వరీ అని అన్నారు. ఆర్య వైశ్యులు శ్రీ వాసవి మాత జన్మస్థలమైన పెనుగొండ శ్రీ వాసవి మాతను అత్యంత పవిత్రంగా భావిస్తూ దర్శించుకుంటారన్నారు. మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ప్రకాశం, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దాదిగారి గంగాధర్, ఆర్య వైశ్య సంఘం నాయకులు రవీందర్, అనిల్, సిద్ధు, నర్సింలు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీ జయప్రదం చేయండి

**పటాన్‌చెరు, జనవరి 23, ప్రభాతవార్త:**
ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ "కార్మిక కర్షక సంఘర్ష్ ర్యాలీ" ని జయప్రదం చేయాలని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు, సిఐటియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చుక్క రాములు మొదటిసారిగా పరిశ్రమకు వచ్చిన సందర్భంగా కార్మికులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగ చుక్క రాములు మాట్లాడుతూ జనవరి 18 నుండి 22వ తేదీ వరకు 5 రోజుల పాటు బెంగళూరులో జరిగిన సిఐటియు 17వ జాతీయ మహాసభలలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రపంచ కార్మికవర్గం ముందు ఉన్న సవాళ్లు, అనేక అంశాలపై చర్చ జరిగిందన్నారు. వివిధ కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మహాసభలకు సాహార్ధ సందేశానిస్తూ దేశవ్యాప్త కార్మికవర్గ ఐక్యతకు సిఐటియు చేస్తున్న కృషిని కొనియాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హరీష్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్షం నేతలు

## రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

**అఖిలపక్ష నాయకులకు మంత్రి హరీష్‌రావు హామీ**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 23, ప్రభాతవార్త :** రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రజల కోరికను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హామీ ఇచ్చారని అఖిలపక్షం నాయకులు తెలిపారు. కొంత కాలంగా రెవెన్యూ డివిజన్ సాధనకై మలిదశ ఉద్యమం చేపట్టిన అఖిలపక్షం నాయకులు సోమవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో హరీష్‌రావును ఆయన స్వగృహంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు గతంలో ఉన్న రామాయంపేట ప్రాంత చరిత్రను, ప్రస్తుతం పరిస్థితిని వివరిస్తూ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని అఖిలపక్షం తరపున విన్నవిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఇందుకు మంత్రి హరీష్‌రావు సానుకూలంగా స్పందించారని, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లి ప్రజల అభీష్టాన్ని వివరించి, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మార్కెట్ కమిటి చైర్మెన్ సరాఫ్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు గజవాడ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్‌లతో కలిసి అఖిలపక్ష నాయకులు మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రాన్ని సమర్పించారు.

### వృద్ధ మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి : ఏపీఎం



మాట్లాడుతున్న ఏపీఎం వెంకటస్వామి

**నిజాంపేట, జనవరి 23, ప్రభాతవార్త :** నిజాంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ సెర్ప్ కార్యక్రమాల గూర్చి గ్రామ సంఘాల పనితీరు, సంఘాలు, పంచ సూత్రాలు చర్చించారు. అదేవిధంగా ఓటర్‌లిస్ట్ ప్రకారము 18 సంవత్సరాల పైబడి 59 సంవత్సరాల లోపు సంఘాలలో లేని మహిళలను సంఘాలలో చేర్పించడం, వికలాంగులను గుర్తించి వికలాంగుల సంఘాల్లో చేర్పించాలని, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులను గుర్తించి వారిని వృద్ధ మహిళా సంఘాలుగా ఏర్పాటు చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో ఏపీఎం వెంకటస్వామి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి స్వప్న, కోశాధికారి రేవతి, సిబిఓ ఆడిటర్ నాగరాజు, సీసీ స్వరూప, అకౌంటెంట్ కమ్ ఆపరేటర్ స్వామి, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

### ఎస్టీటీయూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హరికృష్ణ

**మెదక్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** ఎస్టీటీయూ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను సోమవారం శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనను కలిసిన సందర్భంగా వారిని అభినందించారు. ఉపాధ్యాయ సంఘాలకు తనవంతు సహకారం ఉంటుందని ఎంపీపీ హరికృష్ణ హామీ ఇచ్చారు. ఎస్టీటీయూ మండల శాఖ అధ్యక్షులు సత్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, జింక అశోక్, జిల్లా బాధ్యులు రమేష్, రామకృష్ణ, మండల బాధ్యులు మురళి, గాంధీ, లింగం, నర్సింలు, వెల్దుర్తి రమేష్, ఎస్టీటీయూ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆర్య వైశ్య మహిళా సంఘం మండల కార్యవర్గం



నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, జనవరి 23 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య మహిళా సంఘం మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక ఆర్య వైశ్య భవనంలో జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు రాగి వనజ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా రాగం అర్చన, ప్రధాన కార్యదర్శిగా చకిలం విశాల, కోశాధికారిగా కన్నయ్యగారి లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

### రాయిలాపూర్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు

**కౌడిపల్లి, జనవరి 23ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రాయిలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం కబడ్డీ వాలీబాల్ ఖోఖో పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎంపిపి రాజు నాయక్, జెడ్పీటీసీ కవితఅమర్‌సింగ్, తహసీల్దార్ కమలాద్రి, సర్పంచ్ కుర్మ శేఖులు, హాజరై ఆటలపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాగ్సన్‌పల్లి సర్పంచ్ ఎల్లం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారారామాగౌడ్, రాయిలాపూర్ మాజీ ఉపసర్పంచ్ సంజీవులు, సంతోష్, నర్సింలు, ప్రధానోపాధ్యాయుడు, కౌడిపల్లి మండల నోడల్ అధికారి బాలరాజ్, పిఈటీ కృష్ణగౌడ్, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారుల, ప్రజాప్రతినిధులు

# దేశానికే ఆదర్శం 'కంటివెలుగు' : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, జనవరి 23 ప్రభాతవార్త:** దేశానికి కంటి వెలుగు కార్యక్రమం ఆదర్శమని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం కొల్చారం మండలం ఏటిగడ్డ మాందాపూర్, దేవునివెంకటాపూర్ గ్రామ పంచాయతీలలో కంటి వెలుగు శిబిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నవారికి అద్దాలను పంపిణీచేశారు. వసతులు ఎలా ఉన్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ నిర్మలతో పాటు కొల్చారం వైద్యాధికారి రమేష్ నాయక్‌ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ వంద పనిదినాలలో రాష్ట్రంలో కోటిన్నర మందికి కంటి పరీక్షలు నిర్వహించి అతిపెద్ద కమ్యూనిటీ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా గిన్నీస్ రికార్డుల కెక్కనున్నామన్నారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌తో రావాలని సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి వెంటనే రీడింగ్ అద్దాలు అందిస్తామని, ప్రిస్క్రిప్షన్ రాసిన వారికి పక్షం రోజుల్లో ఏఎన్ఎంల ద్వారా నేరుగా ఇంటికి చేరవేస్తామన్నారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి జిల్లాఆసుపత్రిలో సర్జరీలు చేయిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో ప్రజాప్రతినిధులు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, వైద్యులు రమేష్ నాయక్, రంగంపేట వైద్యాధికారి హర్షిత, మెదక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధీర్‌రెడ్డి, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, కొల్చారం ప్రజా పరిషత్ ఎంపీవో కృష్ణవేణి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, యూత్ ఐకాన్ యాబన్నగారి రవితేజారెడ్డి, మాందాపూర్ సర్పంచి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, దేవుని వెంకటాపూర్ సర్పంచి నెల్లి కిష్టయ్య, గడ్డమీది నాగరాణి నర్సింలు, మాజీ సీడీసీ చైర్మన్ సూరెగారి నరేందర్‌రెడ్డి, చిన్నఘనపూర్ మాజీ సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నెల్లి సంగమేశ్వర్, రాజాగౌడ్, మల్లాగౌడ్, ఆయా గ్రామాలసర్పంచులు, ఎంపీటీసీ, సొసైటీల చైర్మన్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'కంటివెలుగు'పై అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే



వైద్య సిబ్బందితో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కల్లూరి హరికృష్ణ, పబ్బా మహేష్‌గుప్త

**మెదక్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శివ్వంపేటలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి పరీక్షల కోసం వస్తున్న ప్రజలకు అన్ని ఏర్పాట్లు కల్పిస్తూ సకాలంలో పరీక్షలు జరిపి కంటి అద్దాలు, మందులు అందజేయాల్సిన అవసరం అన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేరే విధంగా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే లక్ష్యం నెరవేరుతుందన్నారు. అన్ని గ్రామాల్లో కంటి వెలుగుపై పూర్తి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆదేశించారు. మండలంలో జరుగుతున్న కంటివెలుగు, కంటి పరీక్షల నిర్వహణ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

**భగళాముఖి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ....**

శివ్వంపేటలోని భగళాముఖి దేవాలయాన్ని (శక్తి పీఠం) సందర్శించి నూతన దేవాలయం నిర్మాణపు పనులను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 8, 9, 10వ తేదీలలో జరుగనున్న శ్రీభగళాముఖి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల గోడ పత్రికలను శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పి. సుధీర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ బానోత్ రవినాయక్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సాయిసౌమ్య, డాక్టర్ సంధ్య, నాయకులు కల్లూరి వెంకటేష్, పూర్యం చౌహాన్, వంజరి కొండల్, లక్ష్మీనర్సయ్య, షేక్ అలీ, ఖదీర్, ముద్దగల్ల రాజు, గౌరీశంకర్ తదితరులు ఉన్నారు.

### కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** కంటివెలుగు శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 1, 11వ వార్డులలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాలను సందర్శించిన ఆకుల రజితవెంకన్న ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. శిబిరాలలో పరీక్షించిన అనంతరం ఉచితంగానే మందులు పంపిణీ చేస్తారని, అవసరమైతే శస్త్రచికిత్సలను చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొల్లి శ్రీనివాస్, దొడ్డి శ్రీనివాస్, కమిషనర్ సుకె రాజమల్లయ్య, వైద్యఅధికారులు సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఆర్పీటులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు క్రీడాపరికరాల పంపిణీ...**

హుస్నాబాద్ ప్రభుత్వబాలుర ఉన్నత పాఠశాలలో శ్రేయోభిలాషి ఫౌండేషన్ విద్యార్థులకు క్రీడాపరికరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారు మనీల అధ్యక్షతన అందచేసారు. చిన్నారులు విద్యతోపాటు క్రీడారంగంలో సైతం రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా హాజరైప మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే క్రీడా పరికరాలును వితరణ చేసిన విష్ణుజగతిని అలాగే జిల్లా కన్వీనర్ మిలుకూరి కన్నయ్యనుకు అభినందనలు తెలియచేస్తూ క్రీడాపరికరాలు చిన్నారులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ దొడ్డిశ్రీనివాస్ పాల్గొన్నారు.

### సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**దుబ్బాక, జనవరి 23, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సంజీవినిగా సిఎం సహాయ నిధి ఉందని అచ్చుమాయిపల్లి గ్రామ సర్పంచ్ సోమారపు స్వప్నస్వామి అన్నారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని అచ్చుమాయిపల్లి గ్రామానికి చెందిన పరుస బాలమణికి సిఎం సహాయ నిధి చెక్కుని గ్రామ ఉప సర్పంచ్ పర్స దేవరాజుతో కలసి అందించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతోనే గ్రామంలోని అనేక మంది అభాగ్యులకు సిఎం సహయ నిధి అందించడం జరిగిందన్నారు. గ్రామాభివృద్దికి ఎప్పటికి కట్టుబడి ఉంటానని, ఎంపి సహకారంతో గ్రామాన్ని అభివృద్ది చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ భద్రత కల్పించాలి

**చిన్నశంకరంపేట, జనవరి 23, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలో పనిచేసే పారిశుద్ద కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియూ జిల్లా కోశాధికారి శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం చిన్నశంకరంపేటలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవిణ్‌కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019వ సంవత్సరంలో కార్మికులకు కనీస వేతనం 8వేలు పెంచుతూ జీవో జారీ చేసినప్పటికీ నేటికి ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్మికులకు నిత్యావసర సరుకులు గుర్తింపు కార్డులను అందించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పారిశుద్ద కార్మికులు పాల్గొన్నారు.



నియామక పత్రాలు అందిస్తున్న మార్క అనిల్‌గౌడ్

### సతీషన్న అభిమాన సంఘం యూత్ కార్యవర్గం ఎన్నిక

**హుస్నాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అభిమాన సంఘం అధ్యక్షుడు మార్క అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్, అక్కన్నపేట, సైదాపూర్ మండలాలకు సంబంధించిన కమిటీలను ఎన్నుకున్నారు. హుస్నాబాద్ పట్టణ యూత్ కమిటీ కన్వీనర్‌గా పొదిల జగన్, కో కన్వీనర్‌గా గడిపె శేఖర్, సెక్రటరీగా నాగరాజు, జాయింట్ సెక్రటరీగా అశోక్‌గౌడ్, మండల కన్వీనర్‌గా జొన్నగడ్డల నాగరాజు, కోకన్వీనర్‌గా బత్తుల సురేందర్, యూత్ కన్వీనర్‌గా వెన్నరాజు, కోకన్వీనర్‌గా చిట్ల శ్రీకాంత్‌లను, సైదాపూర్ మండల కన్వీనర్‌గా తాళ్లపల్లి సురేష్, కో కన్వీనర్‌గా సుద్దాల నర్సింగ్, యూత్ కన్వీనర్‌గా శివకుమార్, కోకన్వీనర్‌గా మురళీకృష్ణ, హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి గ్రామ కన్వీనర్‌గా బత్తుల రాజు, గ్రామ కోకన్వీనర్‌గా రవితేజ, గ్రామ అధ్యక్షునిగా వెన్న వెంకటరాజ్యం, ఉపాధ్యక్షునిగా సొల్లు శ్రీనివాస్, కార్యదర్శి వెన్న సారయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నుకోబడిన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు.

### క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

**ఎంసి చైర్మన్ రాగుల సారయ్య**

**నంగునూర్, జనవరి 23, ప్రభాతవార్త :** క్రీడలు శారీరక దృఢత్వానికి మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని ఎంసి చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. సోమవారం పాలమాకుల గ్రామంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమన్నారు. విద్యార్థులు బాగా చదవి ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్, నాయకులు పరమేశ్వర్, చందు, పాఠశాల ప్రిన్సిపాల్ వర్గీస్, డైరెక్టర్ ప్రపోజ్ సత్యనారాయణ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నోటుబుక్స్, పలకల పంపిణీ

**గజ్వేల్, జనవరి 23 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మల్లన్నసాగర్ ప్రాజెక్టు డీఈ రాజేందర్ సహకారంతో విద్యార్థులకు డిక్షనరీలు, నోటుబుక్స్, పలకలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మల్లన్నసాగర్ డీఈ రాజేందర్ పిల్లలకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, స్వరూపరాణి, చిట్యాల నాగరాజు, తాళ్ళ నాగరాజు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబంగారమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**-హాజరైన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**



బంగారమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

**మెదక్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో వెలసిన శ్రీబంగారమ్మ దేవాలయం పునర్ నిర్మాణంలో భాగంగా రెండురోజులుగా ఉత్సవాలు జరుగుతున్నాయి. వేదపండితులు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజల్లో భాగంగా హోమం నిర్వహించడం జరిగింది. సోమవారం కూడా పెద్దఎత్తున హాజరైన భక్తులతో పాటు ప్రముఖుల సమక్షంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన కూడా చేశారు. తదనంతరం వేద మంత్రోచ్ఛరణలతో బంగారమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి అధికసంఖ్యలో భక్తులు వచ్చి బంగారమ్మను దర్శించుకున్నారు. నూతన దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డితో పాటు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, రడాక్టరేట్ అవార్డు గ్రహీత రొండ మల్లారెడ్డి, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచి అనూష అశోక్ గౌడ్, స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పి.సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దశరథ, నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, రాజ్యం భిక్షపతి యాదవ్, ముత్యాల్‌రావు, తాటికొండ రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు ఉత్సవాలకు హాజరైన భక్తులందరికీ సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్ అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బంగారమ్మ దేవాలయానికి శభాష్‌పల్లిలోని భాగ్యనగర్ పరిశ్రమ యజమాని రాకేష్ అగర్వాల్ వెండి వస్తువులను విరాళాలను అందజేశారు.



నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

### నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

**పెద్దశంకరంపేట, జనవరి 23 ప్రభాతవార్త:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం పెద్దశంకరంపేటలోని ఆయన విగ్రహానికి ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచి అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్‌వీఎస్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు గంగారెడ్డి, మైసయ్య, శ్రీనివాస్, భీమ్లా, రాములు, మండల బీజేపీ నాయకులు మంగలి కృష్ణ, శ్రావణ్ పాల్గొన్నారు.

### సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

**నిజాంపేట, జనవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరామయ వ్యవస్థాపకులు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, రామాయంపేట వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య బాగుండాలంటే సహజ ఎరువులతో పంటలు పండించుకోవాలని, ఇంటిముందు కూరగాయ పంటలను పండించుకోవడానికి అవసరమైన సహజ ఎరువులను అందిస్తామని, వాటి వలన ఆరోగ్యాలు కూడా బాగుంటాయని తెలిపారు. రైతులకు అవగాహనతోపాటు కావలసిన విత్తనాలను అందజేస్తామన్నారు. అనంతరం నగరంతండాలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు నరేందర్‌రెడ్డి రూ. 65 వేల చెక్కును ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ రచన, ఏఈఓలు శ్రీలత, కావేరి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, సర్పంచులు నరసింహారెడ్డి, గేమ్‌సింగ్, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ రైతులు కిష్టారెడ్డి, పంజా మహేందర్, నాగరాజు, శ్రీధర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నీలం తిరుపతి, రాజ్యం, రత్నగారి రాజేష్, జిపి స్వామి, భాస్కర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు గర్గుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అంధత్వ నివారణకే 'కంటివెలుగు':ఎమ్మెల్యే



కళ్లద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, జనవరి23 ప్రభాతవార్త:** దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సిఎం కేసీఆర్ అంధత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎం.జలాల్‌పూర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అలాగే వెల్దుర్తి పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కంటిపరీక్షలు చేయించుకున్నవారికి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యాధికారులు కంటి వెలుగు శిబిరానికి వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు.

**కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ...**

వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కోసం సిఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, వెల్దుర్తి సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, జలాల్‌పూర్ సర్పంచి లత కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్‌చందర్‌గుప్త, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్‌రెడ్డి, మాజీ మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, డాక్టర్లు శిరీష, మౌనిక, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీనర్సింహస్వామి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేల విరాళం



విరాళం అందజేస్తున్న బండారి గంగాధర్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 23.ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామం సమీపంలోగల శ్రీగంధభేరుండ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ పునర్ నిర్మాణానికి సోమవారం శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డుగ్రహీత, బిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ రూ. 50 వేల విరాళాన్ని సర్పంచ్ ఉప్పలపు అశోక్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా బండారి గంగాధర్‌ను సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ బోయిని కృష్ణ, లింగాపూర్ మాజీసర్పంచ్ కిషన్‌నాయక్, వార్డు మాజీ సభ్యులు బండారి నాగేశ్, నాయకులు ఆంజనేయులు. శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్, నర్సింలు, శంకర్. సతీష్, శ్రీశైలం, నాగరాజు, మహేశ్, విష్ణు పాల్గొన్నారు.

### ఘనంగా నేతాజీ 126వ జయంతి వేడుకలు

**హుస్నాబాద్, జనవరి 23,ప్రభాతవార్త :** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ ఆధ్వర్యంలో 126వ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్‌రెడ్డి, పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ పాల్గొని వేడుకలను నిర్వహించి కేంద్రంలోని సర్కార్‌తోపాటు రాష్ట్రంలోని తెలంగాణ ప్రభుత్వం నేతాజీ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొనవేని బాలకిషన్, శంకర్, పూదరి రామస్వామి, గట్టు వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



బుద్ధ చిన్నసత్యంను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బుద్ధ చిన్నసత్యం

**జగదేవ్‌పూర్, జనవరి 23 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శ్రీవాసవీమాత ఆత్మార్పణ దినోత్స వం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మండలకేంద్రానికి చెందిన బుద్ధ చిన్నసత్యంకు రాష్ట్ర వైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోబడిన సందర్భంగా ఆయనను ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆర్యవైశ్య సంఘం నాయకు లతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే ఆర్యవైశ్య సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘంనాయకులు, మాజీ సర్పంచ్ బుద్ధ జ్యోతిమహేందర్, ఇటిక్యాల సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్‌గుప్త, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అమర రాము, గ్రామ కో-ఆప్షన్ సభ్యులు గుబ్బ శ్రీనివాస్‌రావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు కొండల్, కిరణ్, రాంనివాస్, సత్యపాల్, బుద్ధ రాము, రామకృష్ణ, అయిత రాములు, కృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 30న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

అనాధ పిల్లల హక్కుల సాధనకై ఈనెల 30న హైదారాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెస్పీ జిల్లా ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ లో సోమవారం మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్వర్యంలో రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో అనాధ పిల్లల హక్కుల సాధనకై పోరాటం చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికా రంలోకి రాక ముందు అనాధ పిల్లలను తమ పిల్లలుగా చూసుకుంటామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదన్నారు.అనాధ పిల్లల హక్కుల సాధన కోసం నిర్వహించే మహాధర్నాకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. రౌండు టేబుల్ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), ఎమ్మెస్పీ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదగిరి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనకుంట్ల శంకర్, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, పిడిఎస్‌యు నాయకులు శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాములు, లక్ష్మీనారాయణ, రమేష్, లింగం, కొలిమి మల్లేశం, దాకని యాదగిరి, మాదాసు బాబు, కందికట్ల రాజు, ప్రకాష్, రాకేష్,బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సేవారత్న అవార్డుగ్రహీతకు సన్మానం



రాగుల రాజును సన్మానిస్తున్న ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు

**జగదేవ్‌పూర్, జనవరి 23 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజుకు ఇటీవల బిసి సేవా రత్న రాష్ట్ర అవార్డు రావడంతో సోమవారం చాట్లపల్లి గ్రామంలో స్థానిక ఎంపిటిసి, మండల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్య, గ్రామ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు బరిగె భాస్కర్‌లు ఆయనకు శుభాకాం క్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్‌లను గ్రామ గ్రామాన ఏకం చేస్తూ ముదిరాజ్‌ల హక్కులకై ఉద్యమిస్తున్న నాయకునికి అరుదైన గౌరవం దక్కడం హర్షించదగ్గ విషయమని, ఇది బిసి సామాజిక వర్గాలంద రికీ గర్వకారణమని, అన్ని బిసి ఉపకులాలు కలిసి ఉద్యమిస్తే రాజ్యాధి కారం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, మండల యువజన ప్రధాన కార్యదర్శులు, లింగారెడ్డిపల్లి ఉపసర్పంచ్ బాలకిషన్, చెక్కల పరమేశ్వర్‌ముదిరాజ్, లింగారెడ్డిపల్లి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా మెట్ట నాగరాజు

**బెజ్జంకి, జనవరి 23, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కేకేసీ విభాగం సోషల్ మీడిమా కో-అర్డినేటర్‌గా మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన ఆ పార్టీ నేత మెట్ట నాగరాజును నియమించినట్లు సోమవారం ఎఐయూడబ్ల్యుఈసీ చైర్మన్ డి.లక్ష్మణ్ తెలిపారు.ఈ సంద ర్భంగా మెట్ట నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో సోషల్ మీడియా కో-అర్డినేటర్‌గా నియమించినందుకు,సహకరించిన పొన్నం ప్రభాకర్‌గౌడ్, కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా దూలం శ్రీనివాస్‌గౌడ్

**కోహెడ, జనవరి 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వింజపల్లి గ్రామానికి చెందిన దూలం శ్రీనివాస్‌గౌడ్‌ను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు తూం కుంట అంక్షరెడ్డినియామక పత్రాన్ని అందజేశారు. మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అదేశాల మేరకు నియామ కం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియ మించిన పొన్నం ప్రభాకర్, అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు అంక్షరెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీనవేని రాకేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్యలకు కృతజ్ఞతలు తెఒలిపారు. మండలంతోపాటు నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతకింది శంకర్, నంగునూరి శ్రీనివాస్,బీనవేని రాకేష్,శివారెడ్డి పాల్గొన్నారు.



దూలం శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# పుల్లూరు బండ క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తా

## మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

పుల్లూరు బండ శ్రీస్వయంభూ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుం దని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో మూడు రోజులు జరుగుతున్న పుల్లూరు బండ జాతర ఉత్సవాలలో సోమవారం పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా కొలువుదీరిన పాలకమండ లిని మంత్రి హరీష్‌రావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం దిన దినం అభివృద్ధి చెందుతుందన్నారు. పుల్లూరు బండపై వెలిసిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందన్నారు. పుల్లూరు బండ క్షేత్రం లో 3 రోజుల పాటు అత్యంత వైభవంగా కన్నుల పండగగా బండజాతర నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో ప్రసిద్ద గాంచిన పుణ్యక్షేత్ర మైన పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రానికి వంద వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర ఉందన్నారు. వంద ఎకరాల ఏకశిలాబండపై వెలిసిన గొప్ప మహిమాన్వితం శ్రీస్వయంభూ నృసింహస్వామి అన్నారు. 8 వందల ఏళ్ల క్రితం కాకతీయుల కాలంలో ఇక్కడ దేవాలయం నిర్మిం చారని తెలిపారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని సిఎం



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

కెసిఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ఆధ్యా త్మికంగా అద్భుతంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. జిల్లా అధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలకు నెలవు అన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, అలయ చైర్మన్ కలకుంట్ల రంగాచారి, దేవాలయ వైదిక కార్యక్రామల నిర్వాహకులు కల కుంట్ల కృష్ణమాచారి, వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల వెంకటనర్సింహచార్యులు, కలకుంట్ల వీణా చారి, నవీన్‌కుమారాచార్యులులు సర్పంచ్ నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతిరెడ్డి, నాయ కులు తోర్నాల దుర్గారెడ్డి, దేవాలయ కమిటీ డైరెక్టర్లు కోడూరి శ్రీనివాస్, లక్ష్మీమల్లేశం, అంజయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఉర్సెషరీఫ్ ఉత్సవాలలో పూజలు...**

జిల్లా కేంద్రంలోని ముర్షద్‌గడ్డ దర్గాలో మత సామరస్యానికి ప్రతీకగా చిస్తీయా పీఠం ఆధ్వర్యం లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఉర్సే షరీఫ్ ఉత్సవాలు సోమవారంతో వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన 42వ ఉర్సె షరీఫ్, 27వ అరాధాన ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కాగా రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు దర్గా నాయబ్ ప్రభు చిస్తీ అశ్రమంలో నిర్వహించిన ఉర్సె షరీఫ్ ఉత్సవాలలో పాల్గొని అయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# వాసవీ, వనితి క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**సిద్దిపేట రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**

ఈఏడు సిద్దిపేట వాసవీక్లబ్ అధ్వర్యంలో మంచి సేవా కార్యక్రమాలు చేపట్టి ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని మంచిర్యాల జిల్లా వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు రేణిగుంట్ల శ్రీని వాస్ అన్నారు. సిద్దిపేట వాసవీ, వనిత క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్ర మం అదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో నిర్వహించారు. నూతన కార్యవర్గం చేత వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి రామారావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అయన మాట్లాడుతూ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్‌లో స్థాపిం చిన నాటి నుంచి నేటీ వరకు కొట్లాది రూపాయ లతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలు చేయడంలో క్లబ్ ముందుంటుందన్నారు. కుల, మతాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు చేపట్టాల



వాసవీ, వనితి క్లబ్‌ల నూతన కార్యవర్గం

న్నారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు గంప శ్రీనివాస్, కొర్తివాడ రాజేందర్, చందా శ్రీధర్, సురేందర్‌కుమార్, రాయికంటి రాజేశ్వరరావు, గంప కృష్ణమూర్తి, తడకమడ్ల శంకరయ్య, పుల్లూరు శివకుమార్, గంప రాంచంద్రరావు, అంజయ్య, పుల్లూరు శ్రీనివాస్, మాంకాల శ్రీనివాస్, సోమ వనజ, సోమ శివకుమార్, అభినయ్‌కుమార్, ప్రదీప్‌కుమార్, శ్రీనివాస్, చింత రాజేంద్రప్రసాద్, రవి, బూరుగు వేణు, వనతి క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, కొమురవెల్లి కల్పన,, తిమ్మిశెట్టి విజయలక్ష్మీ, అయిత శంకర్, వీరేశం, మాంకాల సుప్రియ మాంకాల నాగరాణి, యాద వాసవి, నేతి ఉమా శివకల్పన, పుల్లూరి సుష్మ వాసవిక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అన్నదానం**

శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ అత్మార్పన దినోత్స వం సందర్భంగా సోమవారం వాసవీక్లబ్ అధ్వర్యం లో పట్టణంలోని ప్రభుత్వ అసుపత్రి వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, కార్యదర్శి చకిలం రివి, పిఅర్ఓ ఐత శంకర్, వాసవి యూత్ క్లబ్ అధ్య క్షులు హరికిరణ్,శంకరయ్య, గురుచరణ్, కిరణ్, శ్రీనివాస్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నేతలు

## కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి

**-బిజెపి మండల అధ్యక్షుడు రమేష్‌గుప్త**

**మర్కుక్, జనవరి 23 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం నిధులతోనే బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొనసాగిస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌గుప్త అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తూ బిజెపిపై అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మండలంలోని 16 గ్రామాల ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు. కేంద్రం నిధులను వాడుకుంటూ బిజెపిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, ప్రజలు అంతా గమనిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, బిసిమోర్చా అధ్యక్షుడు పత్తి మహేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు ఊడెం బాల్‌రెడ్డి, బాలరాజు, వంశీ, చంద్రం, శ్రీను, రామచంద్రం పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**చిన్నకోడూరు, జనవరి 23, ప్రభాతవార్త:** చదువుకు పేదరికం అడ్డు రాదని ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మంద పాండు అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు సోమవారం సంస్థ కార్యదర్శి తెల్జిర్ శ్రీనివాస్‌తో కలిసి టై, బెల్టులు, గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. పేదరికాన్ని జయించలంటే ఉన్నత చదువులతోనే సాధ్య మవుతుందన్నారు. చదువులతోనే కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో కుల, మతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పేదలకు సేవ చేయడమే తమ స్వచ్ఛంద సంస్థ లక్ష్యమన్నారు. అజ్జు యాదవ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పొన్నాల యాదమ్మ, నాయకులు శ్రీనివాస్, మల్లేశం, కనకరాజు, శ్రీకాంత్, రాజు, మహేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సిఎం కెసిఆర్

**-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, జనవరి 23 (ప్రభాతవార్త):**

అభివృద్ధియే ధ్యేయంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆధ్వర్యంలో 18, 16 వార్డుల్లో సిసి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి వార్డులో అభివృద్ధి జరిగిందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రింగ్‌రోడ్డు త్వరలో ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు అత్యధిక నిధులు కేటాయించిన ఘనత సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకే దక్కిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో గజ్వేల్‌లో ఏ గల్లీ చూసినా అభివృద్ధి జరగలేదని, ప్రస్తుతం వార్డులన్నీ అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయన్నారు. కొద్ది రోజుల్లో మున్సిపల్‌లో జరుగుతున్న అండర్ డ్రైనేజీ పనులు పూర్తి అవుతాయని అన్నారు. అలాగే సిసి రోడ్ల నిర్మాణం పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.విద్యాధర్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, రజితగౌడ్, బాలమణి, అత్తెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, నంగునూరి సత్యనారాయణ, కల్యాణ్‌కార్ నర్సింగరావు, గుండు మల్లేశం, ఉడుగుల నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**చిన్నశంకరంపేట, జనవరి 23, ప్రభాతవార్త:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ శౌర్యపరాక్రమానికి ఒక కర్మయోగి అని పట్టణ సర్పంచి రాజిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సుభాష్‌చంద్ర బోస్ విగ్రహానికి సర్పంచి రాజి రెడ్డి, భాజాపా మండల అధ్యక్షుడు పోగుల రాజు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు మార్గ దర్శకుడని, అందరికి స్పూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి జీవన్, శ్రీసాయి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, నాయకులు నర్సింలు, శ్రీను, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**మర్కుక్, జనవరి 23 (ప్రభాతవార్త):**

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నా యని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపిపి పాండు గౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాములపర్తి నూతన గ్రామపంచా యతీ భవన నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరయ్యాయని, త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచిం చారు.ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే అమలు చేస్తున్న అన్ని పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో



గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

స్థానిక సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, నాచారం చైర్మన్ హరిపంతులు, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య, స్థానిక ఉపసర్పంచ్ పద్మానర్సింలు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు పాములపర్తి కర్ణాకర్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## నేతాజీకి ఘన నివాళులు

**కోహెడ, జనవరి 23, ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి, పిడిశెట్టి రాజులు మాట్లా డుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వలస సుభాష్‌చంద్ర బోస్, మంద మల్లేశం, వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, చేరాల మనోహర్, వేముల శ్రీనివాస్, శంకర్, సంపత్, రమేష్ పాల్గొన్నారు.

**గజ్వేల్ పట్టణంలో...**



బోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గజ్వేల్, జనవరి 23 (ప్రభాతవార్త):** స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అని యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశబోయిని నర్సింలు పేర్కొన్నారు. సోమవారం సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ధైర్య సాహసాలను స్పూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు గుంటుకు శ్రీనివాస్, మంతూరి నాగరాజుగౌడ్, వినోద్‌చారి, శ్రీనివాస్, వెంకట్‌గౌడ్, పూదరి నర్సింలు, నాయిని సందీప్, నాగభూషణం, రంగాచారి, రాజు పాల్గొన్నారు.

## యువతకు స్పూర్తి నేతాజీ సుభాష్‌చంద్రబోస్

**-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**



బోస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

**మర్కుక్, జనవరి 23 (ప్రభాతవార్త):** నేతాజీ సుభాష్‌చంద్రబోస్ యువ తకు ఎంతో స్పూర్తి అని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా మండల పరిధిలోని గణేష్‌పల్లి చౌరస్తాలో గల సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ మంజులశ్రీరామ్ ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు స్పూర్తిప్రదాత సుభాష్‌చంద్రబోస్ జననమే కానీ మరణంలేని వీరుడు, భారతమాత ముద్దు బిడ్డ అని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, ఎంపిటిసి గోలి నరేందర్, సర్పంచ్‌లు లక్ష్మీరాములుగౌడ్, భాస్కర్, ఉపసర్పంచ్ పుట్ట మహేష్, పిఆర్ టియు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు పాములపర్తి కర్ణాకర్, సుధాకర్, రామరాజు, హరికృష్ణ, బాలరాజు, నర్సింలు, నాగరాజు, స్వామి, తిరుపతి, మధు, యువకులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**బెజ్జంకి, జనవరి 23, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా అన్ని గ్రామా ల్లో వరి పైరు పై మొగి పురుగు సమస్య ఉధృతంగా ఉందని ఎఓ సంతోష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో రైతులు పాకాల నాగరాజురెడ్డి, రామకృష్ణ పొలాలను ఆయన పరిశీలించారు. కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువా ఉందని దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి, 2 గ్రాములు, లీటర్ నీటికి లేదా క్వినాల్ఫాస్ 2 మిల్లి లీటర్ లేదా ప్రొఫెనోఫోస్ 2 మిల్లీ లీటర్ ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఐలేని శ్రీనివాస్‌రెడ్డి, మౌనిక పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదం : సర్పంచ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సర్పంచ్ పాము నాగేశ్వరి

**కోహెడ, జనవరి 23, ప్రభాతవార్త :** క్రీడలు శారీకంగా, మానసికంగా దృఢత్వాన్ని కలుగజేస్తాయని సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని తంగళ్లపల్లి ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడ పోటీలను అమె సోమవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో క్రీడ ల్లో పాల్గొనాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. విద్యా ర్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం చదువుతోపాటు విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో పోటీలను నిర్వహిచారు. కార్య క్రమంలో ఎంపిటిసి కోను శేఖర్, ఎస్ఎంసి చైర్మన్ బత్తిని సంపత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు ఎం.సరళ, ఉపాధ్యాయులు బాలయ్య, సురేందర్‌రెడ్డి, అశోక్, యాదమ్మ, శైలజ,రంగానాయకి, లతీఫ్, పీఈటీ రాజ్‌కుమార్, సిఅర్‌పి రాజేశం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ డీలర్లకు అవగాహన

**గజ్వేల్, జనవరి 23 (ప్రభాతవార్త):** గజ్వేల్, ములుగు, చేర్యాల వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఫర్టిలైజర్స్ డీలర్స్‌కు ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ కార్యాలయంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ బాబునాయక్ మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ డీలర్స్ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో డీలర్ యూజర్ ఐడి ద్వారా మాత్రమే లైసెన్స్‌లో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి వీలు ఉంటుందన్నారు. లైసెన్స్‌లో సేల్‌పాయింట్, గోడౌన్లు కచ్చితంగా గూగుల్ లొకేషన్ ద్వారా గుర్తించి లైసెన్స్‌లో నమోదు చేయాలని, డీలర్లకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏడీఏ రాధిక, గజ్వేల్ ఏఓ నాగరాజు, టెక్నికల్ శివరామకృష్ణ, వ్యవసాయాధికారులు, డీలర్లు పాల్గొన్నారు.



గ్యాస్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న మేనేజర్ శ్రీనివాస్

## గ్యాస్ వినియోగంపై ఎల్గోయిలో అవగాహన

**ఝరాసంగం, జనవరి 23, ప్రభాతవార్త:** ఇండ్లలో గ్యాస్ వాడకంపై కెఎస్ ఎస్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్గోయి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేఫ్టీ క్లినిక్ పేరిట అవగాహన కార్యక్రమంలో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్యాస్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదం సంభవిస్తే ఎలా జాగ్రత్త పడాలో ప్రత్యక్షంగా చూపించారు. గ్యాస్ లీకేజి అవుతున్నట్లు తెలిస్తే వెంటనే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ నర్సింలు, సిద్దన్న పాల్గొన్నారు.

## పత్తిపంటకు క్వింటాలుకు రూ.12వేలు చెల్లించాలి

### సిపిఎం అందోలు కన్వీనర్ విద్యాసాగర్

**జోగిపేట, జనవరి 23, ప్రభాతవార్త:** పత్తిరైతులను ఆదుకొని కనీస మద్దతుధర రూ.12వేలు చెల్లించాలని సిపిఎం అందోలు మండల కన్వీనర్ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈమేరకు జోగిపేటలో తహశీల్దారు వెంకటేశంకు రైతులతోకలిసి ఆయన వినతిపత్రం అందచేశారు. వర్షాభావ పరిస్థితులతో దిగుబడి బాగాతగ్గి పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడినందున గిట్టుబాటులేక రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల ధరలు, ఫర్టిలైజర్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, గత సంవత్సరం పదమూడు వేల వరకు ధర ఉండటంతో ఈ సారి రైతులు అధికంగా పత్తిపంటను వేశారని, పెరిగిన అన్ని ఖర్చులతో ఇప్పుడు ఉన్న ధరతో రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని అర్థం చేసుకొని కనీసం క్వింటాలు పత్తికి రూ.12వేలైనా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు నరేందర్, భూమయ్య, రాములు, పోచయ్య, బాలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో బంజారా భవన్ నిర్మాణం చేపట్టాలి


తహశీల్దారుకు వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

**జోగిపేట, జనవరి 23, ప్రభాతవార్త:** జోగిపేటలో బంజారా భవన్ నిర్మాణం చేపట్టాలంటూ అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్‌కు బంజారా నాయకులు సోమవారంనాడు వినతిపత్రం అందచేశారు. ఆల్ ఇండియా బంజారా సేవాలాల్ సంఘం అందోలు డివిజన్ అధ్యక్షులు చందర్, ప్రధాన కార్యదర్శి శంకర్‌చౌహాన్, ఉపాధ్యక్షులు నందునాయక్, జె.డి. నాయక్‌లు ఆయనకు వినతి పత్రం అందచేశారు. ఈ విషయంలో చొరవ తీసుకుని బంజార భవన్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 2న ద్వాదశ జ్యోతిర్లింగ దివ్య మహాపడిపూజ

**సదాశివపేట, జనవరి 23, ప్రభాతవార్త:**
నవాబ్‌పేట్ మండలంలోని అర్కతల గ్రామంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఫిబ్రవరి 2వ తేదీన ఉదయం 10,35 మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, మహాపడిపూజలను బస్వరాజ్ గురుస్వామి అధ్వర్యంలో నిర్వహించబడును. కావున శివస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సన్నిధాన శివస్వాములు రామచంద్రారెడ్డిస్వామి, మల్లేశంస్వామి, వీరేశం స్వామి, సత్యశివస్వామి, నవీన్‌స్వామి, సిహెచ్ గోపాల్‌స్వామి, అర్కతల గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో భక్తులందరు పాల్గొనాలన్నారు.

## వాసవి ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవం

**సంగారెడ్డి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని వాసవి కన్యక పరమేశ్వరి మ3ఆత ఆలయంలో ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో వేద పండితులు శివశర్మ మంత్రాలు వల్లిస్తూ రుద్రాయాగం, లలిత సమస్రత పారాయణం సురేష్‌చే సంకీర్తనలు, భజనలు నిర్వహించి అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమాలను నిర్వహించారు. లోకకల్యాణార్థం వాసవి మాత గుండంలో ఆత్మార్పణ చేసిన రోజున మాత ఆత్మార్పణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ తోపాజీ అనంతకిషన్, గౌరవ అధ్యక్షులు ఆమేటి పాండయ్య, ఇలింతల రాజు, మ్యాడం రాధాకిషన్, జూలకంటి మల్లేశం, కొంపల్లి విద్యాసాగర్, పాంపాటి క్రిష్ణ మూర్తి, నరేష్, భాస్కర్, విశాలాలక్ష్మి, తేజవతి, శ్రీదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు


నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, జనవరి 23, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జెడ్పిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ధనుంజయ, నరేంద్ర గౌడ్ లు మాట్లాడుతూ నేతాజీకి జయంతి తప్ప వర్ధంతి లేనటువంటి గొప్ప దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియడారు. భారత దేశానికి స్వాతంత్ర్యం రావడంలో కీలక పాత్ర పోషించినటువంటి స్వాతంత్ర్య సమర యోదులలో అతి ముఖ్యమైనటువంటి వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాది హింద్ ఫౌజ్ (ఇండియన్ నేషనల్ ఆర్మీ) ని స్థాపించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన నేతాజీ అని తెలిపారు. నేతాజీ ఎంతో మంది యువతకు ఆదర్శప్రాయుడని వారు కొనియాడారు. గాంధీ ఇతర జాతీయ నాయకులు అహింస ద్వారనే స్వాంతంత్ర్య సముపార్జన చేయాలని ఆకాంక్షించినప్పటికి బోస్ సయుధ పోరాటం ద్వారానే బ్రిటీష్ వారిని దేశం నుండి తరిమికొట్టవచ్చునని నమ్మి దానిని ఆచరణలో పెట్టిన గొప్ప జాతీయ వాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, అశోక్, అర్జున్, స్వామి, హనుమయ్య, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

### గోల్డెన్ సెలబ్రేషన్స్‌కోసం గోల్డ్ స్నాక్

నూతన సంవత్సరం వేళ విందు వినోదం కుటుంబ వేడుకలు ఆహారానికి సమయం ఆసన్నమైంది. మీ కుటుంబసభ్యులు స్నేహితులతో కలిసి వేడుక చేసుకోవడంతో పాటుగా గోల్డ్ నూతన శ్రేణిరుచులతో లీనమైపోండి. వైవిధ్యమైన రుచులు, పౌష్టికాహార భోజనాలు, స్నాక్స్‌ను అందిస్తుంది. వీటిని మొత్తం కుటుంబమంతా ఆస్వాధించవచ్చు. నూతన శ్రేణి ఫ్రాజెన్ ఫుడ్స్ ఉత్పత్తులను విడుదల చేయడంతో గోల్డ్ అత్యంత ఉత్సాహపూరితమైన సమాచారం తీసుకువచ్చింది. నూతన శ్రేణి గోల్డ్ ఫ్రాజెన్ ఫుడ్స్‌ను నూతన సంవత్సర వేళ ఆవిష్కరించడం వల్ల దేశవ్యాప్తంగా వినియోగదారులను ఇవి ఆకట్టుకోనున్నాయి. ఈ నూతన శ్రేణిఉత్పత్తులతో వినియోగదారులకు ఎంచుకునేందుకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి.


ప్రభుత్వ కళాశాలలో నేతాజీకి నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు


జూల్‌కల్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


వడ్డిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులు అర్పిస్తున్న యువకుల దృశ్యం


సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

### తారా కళాశాలలో పరాక్రమ్ దివస్

**సంగారెడ్డి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలో తారా ప్రభుత్వ కళాశాల (ఎ)లో ఎన్ఎస్ఎస్ యూనిట్, హోప్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమర యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని పరాక్రమ్ దివస్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం ప్రవీణ నేతాజీ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ వెంకటేశం, డాక్టర్‌లు సిద్దులు, అభిజిత్, శివీప్తి పాల్గొన్నారు.

### జూల్‌కల్‌లో..

**కంది, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంలోని జూల్‌కల్ గ్రామంలో సోమవారం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత, నాయకులు మదుసూధన్‌రెడ్డి, సత్యపాల్, జుబేర్, వెంకటేశ్‌గౌడ్, రాములు, నేతాజీ యువజన సంఘం సభ్యులు అనీల్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్‌లో..

**న్యాల్‌కల్, జనవరి 23, ప్రభాతవార్త:** ఆజాద్ హింద్ ఫౌజ్ సృష్టికర్త నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో యువకులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని వడ్డి, బసంత్‌పూర్, హద్నూర్, గంగ్వార్, మిర్జాపూర్, మామిడ్గి, మెటల్‌కుంట తదితర గ్రామాలతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు నేతాజీ జయంతిని పురస్కరించుకుని నేతాజీ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆనందీశ్వర్, గుండప్ప, షబ్బీర్‌మియా, ఉమాకాంత్, విజయ్‌కుమార్, ఆజయ్, శరణప్ప, దీపక్, సచిన్, సాగర్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

### శాంతినికేతన్ పాఠశాలలో..

**సదాశివపేట, జనవరి 23, ప్రభాతవార్త:**
పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో సోమవారం ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు భారత స్వాతంత్ర ఉధ్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్ళిన మహానీయుడు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలిపటేల్ అరవింద మాట్లాడుతూ గాంధీ, నైహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ మొదలగు పెద్దలంతా కూడా శాంతియుతంగా స్వాతంత్ర ఉద్యమం నిర్వహిస్తూ ఉంటే తలవంచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటి వెళ్ళతో పీకేయాలంటే మనమే ఒక సైన్యాన్ని తయారు చేసుకోవాలనిఅన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కంగ్టిలో..

**కంగ్టి, జనవరి23 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కంగ్టిలోని స్థానిక క్రాంతి చౌక్‌లో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని, మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వంతంత్రాన్ని ఇస్తానని చెప్పి అందరినీ ఒక తాటిపైకి తెచ్చి తెల్ల దొరపై పోరాటం చేశారన్నారు. వైఎస్ఆర్‌టీపీ పార్టీ నాయకుడు బోరిగి సంజీవ్, మాజీ సర్పంచి విఠల్ నాయక్, నర్సారెడ్డి, సంగారెడ్డి, హనుమాన్, కాలె రాజు, జగ్గు, ప్రవీణ్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి మున్సిపాలిటీలో..

**సంగారెడ్డి, జనవరి 23, ప్రభాతవార్త:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని నేతాజీ నగర్‌లో నేతాజీ యూత్, బిజెపి ఆధ్వర్యంలో సోమవారం నాడు నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల్లో బిజెపి అసెంబ్లీ ఇంఛార్జ్ రాజేశ్వరావు దేశ్‌పాండే పాల్గొని, మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అజాద్ హింద్ ఫౌజన ను స్థాపించి బ్రిటీష్ వారితో పోరాడిన గొప్ప ధైర్యశాలి, గొప్ప దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. పోచారం రాములు, శివంగుల నాగరాజు, ముందుల నాగరాజు, కసిని వాసు, దోమల విజయకుమార్, సందీప్ కుమార్, శ్రీకాంత్, మైపాల్, రాజ్ కుమార్, పవన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

### స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

**గుమ్మడిదల, జనవరి 23, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జెడ్పిటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటీసీ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు కొనియాడలేమని, వారు దేశానికి చేసిన సేవలు వెలకట్టలేమని అంతటి మహానీయులను భావితరాల వారికి మార్గదర్శిగా చూసుకుంటూ వారి విలువలను తెలుపాలని కోరారు. వార్డు సభ్యులు ఆకుల సత్యనారాయణ, కాల కంటి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, భద్రి పాల్గొన్నారు.

### కానుకుంట గ్రామంలో..

**గుమ్మడిదల, జనవరి 23, ప్రభాతవార్త:**
భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగన్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహా నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, గ్రామ యువజన సంఘాల అధ్యక్షులు సోమోల్లా యాదగిరి బోస్‌ను కొనియాడారు. నేతాజీ సుభాస్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా బోస్ చిత్రపటానికి పూల మాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ పలుగు గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు కుమ్మరి వెంకటేష్, జంటిటి మల్లేష్, కుమ్మరి సదానందం, నిరుడి మల్లేష్, కుమ్మరి రాములు, మంగలి యాదగిరి, మల్లేష్, శ్రీశైలం, నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.


నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం


కవేలిలో సీసీ రోడ్ల పనులకు శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోనింటి మానిక్‌రావు

## బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

**జహీరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అనేక నిధులు కేటాయించిందని జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మానిక్‌రావు అన్నారు. సోమవారం జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని కవెల్లి, చింతల్‌గాట్, కోత్తురు డి,వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి,నాగిరెడ్డిపల్లి, బిలాల్‌పూర్, గ్రామాల్లో రూ.1 కోటి 40 ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్లకు పనులు ప్రారంభించి భూమి పూజ చేశారు.అనంతరం ఎంజీఎన్ఆర్‌జీఎస్ కింద రూ.25 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనింటి మానిక్ రావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామపంచాయతీకి గ్రామాబివృద్ధి కొరకు గత ఆరు నెలల క్రితమే రూ.20 లక్షలు మంజూరు చేశారని అన్నారు.ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బంటు రామకృష్ణ, తెరాస పార్టీ మండల అధ్యక్షులు కె.నర్సింలు,పీఎసీఎస్ చైర్మన్ స్రవంతి అరవింద్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రామకృష్ణరెడ్డి, సర్పంచ్‌లు శాంతమ్మ, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్, రమేష్, సంగారెడ్డి, రవికిరణ్, కృష్ణ, రాచయ్య, సిద్దయ్యస్వామి, జావిద్, ఎలబంటి పులమ్మ, జి.రమేష్, ఉప సర్పంచ్ ఎం పీటీసీలు బక్కారెడ్డి, సంపత్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మ్యాతరి ఆనంద్, మోయిజోద్దిన్, రత్నం, వినోద్, పట్లోళ్ల ప్రభుపాటిల్, సాయి ప్రణీత్, రియా జోద్దిన్, వినయ్, రాజేందర్, బస్వరాజ్, బండి మోహన్, శివప్ప, నర్సింలు, అస్లం, వజీద్, విజయ్, బాలారాజ్, మానయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలకే అధిక ప్రాధాన్యం

### డీడీఎస్ డైరెక్టర్ సతీష్


పాత పంటల జాతరను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ సుమతి, తదితరులు

**జహీరాబాద్ జనవరి 23 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో చిరు ధాన్యాలకే మంచి భవిష్యత్తు ఉంటుందని, చిరుధాన్యాల ప్రాముఖ్యతను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైన ఉందని డీడీఎస్ డైరెక్టరు సతీస్ అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో పాత పంటల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీఎస్ డైరెక్టరు సతీష్ మాట్లాడుతూ అంతరించిపోతున్న పాత పంట లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 30 సంవత్సరాలుగా ఈ పంటలు పండించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ పాత పంటలైన చిరు ధాన్యాలను పం డించడానికి డీడీఎస్ సంస్థ కృషి చేస్తున్న కృషి అభినందనీయమని ఆయా శాఖల అధికారులు అన్నారు. ఏడీ భిక్షపతి మాట్లాడుతూ పోషక విలువలను ఎక్కువం గా అందించే పాత పంటలైన జొన్న, కొర్ర, సజ్జలు, పెసర్లు, మినుములు, జహీరాబాద్ నియోజవర్గంలో అనేకంగా పండిస్తారన్నారు.తహశీల్దార్ జే.స్వామి,డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఆస్లాం ఫారుక్,సంఘం మహిళలు తుక్కమ్మ, నర్సమ్మ, కమలమ్మ, చక్రిబాయి, బాలమని పాల్గొన్నారు.

## ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జోగిపేట, జనవరి 23, ప్రభాతవార్త:** ఎస్ఎస్‌కే ఫంక్షన్‌హాలులో మిగతా అవసరాల అభివృద్ధికోసం తనవంతుగా పది లక్షలు మంజూరు చేశానని, వాటితో అవసరమైన అభివృద్ధి పనులు చేసుకోవాలని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ అన్నారు. సోమవారంనాడు జోగిపేటలో సోమవంశ క్షత్రియ సమాజ్ ఫంక్షన్‌హాలును ఆయన డిసిసిబి మాజీ వైస్ ఛైర్మెన్ పి.జైపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. మాజీ ఏఎంసి ఛైర్మెన్ మన్‌సాన్‌పల్లి మల్లి ఖార్జున్, టిఆర్ఎస్ నాయకులు సార శ్రీధర్, చాపల వెంకటేశం, ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షులు రత్నపురి నాగరాజ్, కార్యదర్శి రత్నపురి గోపీనాథ్, ఉపాధ్యక్షులు రత్న పురి సంతోష్, క్యాషియర్ రత్నపురి భాస్కర్, శ్రావన్ నందకుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మ్మెల్యే చంటి క్రాంతికిరన్


మైనార్టీ గురుకుల పాఠశాలను తనిఖీ చేస్తున్న జిల్లా న్యాయమూర్తి

## మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ

**కంది, జనవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని మైనార్టీ గురుకుల పాఠశాలను జిల్లా న్యాయమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూచనలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కారర్యదర్శి జి హన్మంతరావు సోమవారం కందిలోన గురుకుల మైనార్డీ రెసిడెన్సియల్ పాఠశాలను తనిఖీ చేసి పాఠశాల ఆవరణను ప్రత్యేకంగా పరిశీలించారు. పాఠశాలలోని వంట గదిని భోజనశాలను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో న్యాయమూర్తి మాట్లాడుతూ క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పాఠశాల వార్డెన్, ప్రిన్సిపాల్‌లను హన్మంతరావు ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషారాణి, మెట్రిన్, సిబ్బంది ఉన్నారు.

## రామలింగేశ్వర ఆలయంలో గీత బోధన

**న్యాల్‌కల్, జనవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో కొలువున్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో సోమవారం గీత బోధన చేశారు. గీత సంస్కృతిక యాత్రలో భాగంగా సోమవారం ఆలయంలో గీత బోధన నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతో రోజులు గడపుకునేలా చొరవ తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో ఒగేటి కృపాలు, టి రామాచార్యులు, తిరుమలేశ్, ప్రభాకర్, రాంచందర్ పవార్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**అల్లాదుర్గం, జనవరి 23, ప్రభాతవార్త:**
అల్లాదుర్గం మండలం గొల్లకుంట గిరిజన తండాలో కంటి వెలుగు శిబిరాన్ని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సోమవారం నాడు పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండువ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గొల్లకుంట గిరిజన తండాలో తనిర్వహిస్తున్న శిబిరంలో కంటి పరీక్షలు చేసుకుంటున్న వ్యక్తులను విచారిస్తు, రాసిన మందులు, కళ్లజోళ్ల అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్య సిబ్బందికి, సర్పంచ్‌కు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. గిరిజన తండాలో ఎక్కువ శాతం వృద్దులు ఉన్నారని, కొందరు చదువుకోవడానికి, మరికొందరు చెరుకు కొట్టాడానికి వలసలకు వెళ్లారని, అందుబాటులో లేనివారిని రప్పించి వారికి కూడా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లాద్దాలు అందజేస్తారని, ఆపరేషన్లు అవసరమైన వారికి మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తుందన్నారు. ప్రతి కేంద్రంలో రోజుకు ఎక్కువ శాతం కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, సహాయ సహకారాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టెలికమ్ ఆడ్వైజర్ కాశీనాథ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, సర్పంచ్‌లు సోని రాథోడ్, రంజిత్, రవి, మండల నాయకులు పెద్దపూర్ దుర్గారెడ్డి, అలీ హుస్సేన్, బి సుధాకర్ గుప్తా, బలరాంరెడ్డి, చెన్నప్ప, జి చంద్రయ్య, తాహసిల్దార్ తులసీరామ్, ఎంపిడీవో విజయ్ కుమార్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కంటి వెలుగు శిబిరంలో డాక్టర్‌ను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్


కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## కొనసాగుతున్న కంటి వెలుగు

**ఝరాసంగం, జనవరి 23, ప్రభాతవార్త:** మండలంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో 18 సంవత్సరాల వయసు పైబడిన వారు కంటి పరీక్షలు చేయిచుకోవాలని, కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఝరాసంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రమ్య సూచించారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరానికి చేరుకున్న రోగులకు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ తగ సౌకర్యాలు అందిస్తున్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

**పుల్కల్, జనవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్, మండలంలోని బస్వాపూర్ గ్రామాల్లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యను అందుకునేందుకు ప్రవేశాలకు అవకాశం కల్పించినట్లు పాఠవాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ కథనం ప్రకారం... 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుంచి 10వ తరగ తిలో మిగిలిన సీట్ల కొరకు విద్యార్థులు పరీక్షలు రాయాలన్నారు. జనరల్ విద్యార్థులకు 2వందల రూపాయలు, మిగిలిన ఎస్‌సి, ఎస్టీ, బిసి, పిహెచ్, ఇడబ్లుఎఫ్ విద్యార్థులకు 125 రూపాయల ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ వరకు విద్యార్థుల నుంచి ప్రవేశాలకు ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. హాల్ టికెట్‌లను ఏప్రిల్ 8వ తేదీ నుంచి డౌన్ లోడ్ చేసుకునే అవకాశం ఉంటుందని, విద్యార్థులకు ఏప్రిల్ 16న పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. పరీక్షా ఫలితాలను మే 15వ తారీఖున ప్రకటిస్తారన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రకటించారు.

## మహానీయుల క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కంగ్టి, జనవరి23 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కంగ్టిలోని తహశీల్దార్ కార్యాలయలో సోమవారం మహానీయుల క్యాలెండర్-2023ను డిప్యూటీ తహశీల్దార్ జుబేర్ హైమద్ చేతుల మీదుగా కేవీపీఎస్ నాయకులు ఆవిష్కరించారు. మహానీయులు అంబేద్కర్, పూలే, పెరియార్‌ల ఆశయాలు, లక్ష్యాలను గురిస్తూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మండల కేవీపీఎస్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ భారతదేశం మహానీయులను ఎప్పుడు గుర్తిస్తుందని, వారి ఆశయాలను ముందు తరాలకు వివరించాలని, వారి ఆశయాలను వమ్ము చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి విఠల్, ప్రవీణ్, అశోక్, సుధాకర్, నర్సింలు, సీమోన్, పండరి, షద్రక్ తదితరులు పాల్గొన్నారు.

### కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఎగ్జామ్‌లో అగ్రస్థానంలో నిలిచిన భారతీయులు

కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ 222 ఔట్ స్టాండింగ్ కేంబ్రిడ్జ్ లెర్నర్ అవార్డులను భారతీయ విద్యార్థులకు అందించింది. ఈ అంతర్జాతీయ అవార్డులతో 40 దేశాల నుంచి 48 మంది అత్యుత్తమ ప్రదర్శన కనబ రిచిన విద్యార్థులను వేడుక చేశారు. భారతదేశం నుంచి 48 మంది విద్యార్థులు టాప్ ఇన్ దవరల్డ్ అవార్డు గెలుచుకున్నారు. అంటే దీనర్థం ప్రపంచంలో అత్యధిక మార్కులను నిర్దేశిత సబ్జెక్ట్‌లో సాధించారని ఈ 48 మంది విజేతలలో 22 మంది విద్యార్థులు మేథమెటిక్స్‌లో అసాధారణ ప్రదర్శన కనబరిచారు.